


RNI No. TEL/TEL/2018/76342

# లోకంతీరు

LOKAMTEERU TELUGU DAILY సామాజిక, రాజకీయ దిన పత్రిక

ప్రచురణ : నిజామాబాద్ ఆదివారం 07-07-2024 ఎడిటర్ : బ్యాగల్ శ్రీనివాస్ సంపుటి : 06 సంచిక : 176 పేజీలు : 4 వెల : రూ 2-00

## సూరత్‌లో కుప్పకూలిన భవనం

### 15మందికి తీవ్ర గాయాలు

గాంధీనగర్,జూలై6): గుజరాత్ లో పెను ప్రమాదం చోటు చేసుకుంది. సూరత్ పట్టణంలోని సచిన్ పాలీ ప్రాంతంలో ఓ ఆరంతస్తుల భవనం కుప్పకూలింది. ఈ ఘటనలో 15 మందికి గాయా లైనట్లు అధికారులు తెలిపారు. శిథిలాల కింద పలువురు చిక్కుకు పోయి ఉండొచ్చనే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. సమాచారం అందుకున్న వెంటనే ఘటనాస్థలానికి చేరుకున్న సహాయ బృందాలు.. శిథిలాలు తొలగించే పనిలో నిమగ్నమయ్యాయి. భవనం అప్పటికే శిథిలావస్థకు చేరుకుందని, కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు కూలిపోయినట్లు భావిస్తున్నామని అధికారులు తెలిపారు. పూర్తి వివరాలు వెల్లడికావాల్సి ఉంది.

# సీఎం హోదాలో తొలిసారి కలిసిన ఇద్దరు నేతలు..!

### ఇరు రాష్ట్రాల నుంచి డిమాండ్లు..







హైదరాబాద్,జూలై6 ,శనివారం సాయంత్రం 6 గంటలకు ప్రజాభవ న్‌కు చేరుకున్న చంద్రబాబుకు ..తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రె డ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టివిక్ర మార్క, మంత్రులు పొన్నం, శ్రీధర్ బాబు స్వాగతం పలికారు. ముఖ్య మంత్రులలో భేటీలో ఏపీ నుంచి సీఎం చంద్రబాబుతో పాటు మం త్రులు కందుల దుర్గేష్, సత్యప్ర సాద్, బీసీ జనార్థన్‌రెడ్డి పాల్గొన గా..తెలంగాణ నుంచి ముఖ్యమ ంత్రి రేవంత్‌రెడ్డి, ఉ పముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. ఏపీ,తెలంగాణ సీఎస్‌లతో పాటు ఇతర ఉన్నతాధికారులు కూడా ఈ భేటీలో పాల్గొన్నారు.అనంతరం చంద్రబాబును సన్మానించి..కాళోజీ రాసిన "నా గొడవ" పుస్తకాన్ని బహూకరించారు రేవంత్‌రెడ్డి. నిజాం కాలం నుంచి 1980ల వరకూ పాలన..ఏళ్లతరబడి సాగిన తెలంగాణ ప్రజాఉద్యమాలపై ఈ పుస్తకంలో ప్రస్తావించారు ప్రజాకవి కాళోజి. ఇక చంద్రబాబు..రేవంత్‌రెడ్డికి తిరుమల శ్రీవారి ప్రతిమతో పాటు శ్రీవారి ప్రసాదాన్ని అందించారు. ప్రజాభవన్ భేటీలో విభజన సమస్యల పరిష్కారానికి రోడ్ మ్యాప్ ఖరారు చేసే అవకాశం కనిపిస్తోంది.రాష్ట్ర ప్రయోజనాలపై రాజీపడకుండా ఉమ్మడి అజెండాపై కలిసి పని చేయా లని రెండు రాష్ట్రాలు భావిస్తున్నాయి. కేంద్రం నుంచి రావాల్సిన నిధులు, అభివృద్ధి ప్రాజెక్టుల కోసం ఉమ్మడిగా ప్రయత్నించాలని , ఎగువ రాష్ట్రాలతో నీటి వాటాలపై కలిసి పోరాడేలా ఉమ్మడి ప్రణాళిక సిద్ధం చేసే అవకాశం ఉంది.ఉమ్మడి ఏపీ విభజన జరిగి పదేళ్లు పూర్తయినా కూడా.. అనేక కీలకాంశాలు ఇంకాపెండింగ్‌లో ఉండిపోయాయి. అధికారుల స్థాయిలో కొన్నిసార్లు చర్చలు జరిగినా చాలా విషయాలు ఇంకా కొలిక్కి రాలేదు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రుల భేటీ సందర్భంగా ఉమ్మడిగా తొమ్మిది ఎజెండా అంశాలను ఖరారు చేశారు.ఈ ఎజెండాలో రాష్ట్ర పునర్ వ్యవస్థీకరణ చట్టం షెడ్యూలు 9, 10లో పేర్కొన్న సంస్థల ఆస్తుల పంపకాలు, విభజన చట్టంలో చేర్చని సంస్థల ఆస్తుల పంపకాలు, ఏపీ ఫైనాన్షియల్ కార్పొరేషన్ అంశాలు, పెండింగ్ విద్యుత్తు బిల్లులు, విదేశీ రుణ సాయంతో నిర్మించిన ప్రాజెక్టుల ఆస్తులు-అప్పుల పంపకాలు, ఉమ్మడి సంస్థలకు చేసిన చెల్లింపులు, లేబర్ సెస్ పంపకాలు, ఉద్యోగుల విభజన అంశాలు ఉన్నాయి.

# 22నుంచి పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు

### ఆగస్టు 12 వరకు బడ్జెట్ సమావేశాలు
### 23న బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న నిర్మలా సీతారామన్
### వివరాలు వెల్లడించిన కేంద్రమంత్రి కిరణ్ రిజిజు




న్యూఢిల్లీ,జూలై6: సార్వత్రిక ఎన్నికల ఫలితాల్లో విజయం సాధించి, నరేంద్రమోదీ నేతృత్వంలో మూడోసారి ఎన్డీయే కూటమి కొలువుదీరిన వేళ..ఇటీవలే పార్లమెంట్ సమావేశాలు ప్రారంభం అయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించారు. ఈ క్రమంలో కొత్త ప్రభుత్వం జులై 23న బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనుంది. 2024-25 ఆర్థిక సంవత్సరానికిగానూ ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ మరోమారు బడ్జెట్‌ను సమర్పించనున్నారు. ఈ విషయాన్ని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఈ నేపథ్యంలో జులై 22 నుంచి ఆగస్టు 12 వరకు బడ్జెట్ సమావేశాలు జరుగుతాయని తెలిపారు. ఎన్నికల సంవత్సరం కావడంతో ఈ ఏడాది ఫిబ్రవరి 1న నిర్మలమ్మ ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. ఇప్పుడు కొత్త ప్రభుత్వం ఏర్పడటంతో పూర్తి స్థాయి బడ్జెట్‌ను తీసుకొస్తున్నారు. మోదీ 3.0లో ప్రవేశపెట్టనున్న తొలి బడ్జెట్ ఇదే. దీంతో వరసగా ఏడుసార్లు బడ్జెట్ సమర్పించిన ఘనతను నిర్మలా సీతారామన్ అందుకోనున్నారు. ఇప్పటి వరకు మొరార్జీ దేశాయ్ వరసగా ఆరుసార్లు బడ్జెట్ సమర్పించారు. 2019లో రెండోసారి మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీతారామన్‌కు ఆర్థిక శాఖ బాధ్యతలు అప్పగించారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ తర్వాత బడ్జెట్ ప్రవేశపెట్టిన రెండో మహిళగా గుర్తింపు పొందారు. ఎప్పటిలా సూట్‌కేసులో కాకుండా రాజముద్ర ఉన్న ఎరుపు రంగు వస్త్రంలో బడ్జెట్ ప్రతులను తీసుకొచ్చే కొత్త సంప్రదాయానికి శ్రీకారం చుట్టారు.పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు బడ్జెట్ సమర్పణ తేదీలను కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు శనివారంనాడు ప్రకటించారు. జూలై 22వ తేదీన బడ్జెట్ సమావేశాలు ప్రారంభమై ఆగస్టు 12వ తేదీతో ముగుస్తాయని,బడ్జెట్ సమావేశాల రెండో రోజైన జూలై 23న కేంద్రబడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెడతారని సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో మంత్రి తెలిపారు. భారత ప్రభుత్వం సిఫారసుల మేరకు పార్లమెంటుబడ్జెట్ సమావేశాలు జరిపేందుకు రాష్ట్రపతి ఆమోదం తెలిపారు. 2024-25 కేంద్ర బడ్జెట్‌ను జూలై 23వతేదీన లోక్‌సకు సమర్పిస్తాం' అని రిజిజు తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలోని ఎన్డీయే ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రవేశపెడుతున్న తొలి బడ్జెట్ ఇదే కావడం విశేషం.

# కాంగ్రెస్‌లో చేరిన మరో బిఆర్ఎస్ ఎమ్మెల్యే

### బండ్లను కండువా కప్పి ఆహ్వానించిన సిఎం రేవంత్



హైదరాబాద్,జూలై6 : ఇటీవల జరిగిన లోక్ సభ ఎన్నికల్లో ఖాతా కూడా తెరవని బీఆర్ఎస్ కు వరుస షాకులు తగులుతున్నాయి. మొన్న ఆరుగురు ఎమ్మెల్యేలు, ఆరుగురు ఎమ్మెల్సీలు కాంగ్రెస్ చేరగా... తాజాగా మరో ఎమ్మెల్యే కాంగ్రెస్ గూటికి చేరారు. గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి శనివారం ఉదయం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఏఐసీసీ ఇంచార్జ్ దీపాదాస్ మున్షి, సీఎం రేవంత్ రెడ్డిల సమక్షంలో ఆయన పార్టీలో చేరారు. కాంగ్రెస్ లోకి బండ్ల చేరికతో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో ఒక్క అలంపూర్ స్థానం మినహా బీఆర్ఎస్ ఖాళీ అయ్యింది. అలంపూర్ నుండి విజయుడు బీఆర్ఎస్ తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్నారు. దీంతో ఇప్పటి వరకు ఏడురుగు ఎమ్మెల్యేలు చేయిని అందిపుచ్చుకున్నారు.

# రసాభాసగా గ్రేటర్ కార్పోరేషన్ సమావేశం

### బిజెపి, బిఆర్ఎస్ కార్పోరేటర్ల ఆందోళన
### మేయర్ పోడియం చుట్టుముట్టి రాజీనామాకు డిమాండ్
### ప్లకార్డులు ప్రదర్శించిన బిఆర్ఎస్ కార్పోరేటర్లు



హైదరాబాద్,జూలై6 : గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ తొమ్మిదో కౌన్సిల్ సమావేశం రసాభాసగా మారింది. బీఆర్ఎస్ ,బీజేపీ కార్పొరేటర్లు సమావేశం ప్రారంభానికి ముందే ప్రధాన కార్యాలయం ఆవరణలో ఆందోళనకు దిగారు. అనంతరం శనివారం ఉదయం 10 గంటలకు సమావేశం ప్రారంభం కాగా.. నిరసనలతో కొద్ది నిమిషాల్లోనే మీటింగ్ గందరగోళంగా మారింది. బీఆర్ఎస్ కార్పొరేటర్లు మేయర్ పోడియాన్ని చుట్టుముట్టారు. ఆమె పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహిస్తున్నారని.. మేయర్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ సభ్యుల తీరుపై మేయర్ విజయలక్ష్మి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫిరాయింపులను ప్రోత్సహించిందే బీఆర్ఎస్ పార్టీ అని మేయర్ అన్నారు. పరిస్థితి అదుపులోకి రాకపోవడంతో సమావేశం నుంచి వెళ్లిపోయారు. మీటింగ్ 15 నిమిషాలు వాయిదా వేశారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ కార్పొరేటర్లు మేయర్‌కు వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శించి నిరసన తెలిపారు. వాయిదా అనంతరం సమావేశాలు తిరిగి ప్రారంభం కాగా.. నేతలు తమ పరిధిలోని సమస్యలను ఏకరవు పెట్టారు.బల్దియా కౌన్సిల్ సమావేశానికి కాంగ్రెస్ ,బీఆర్ఎస్, ఎంఐఎం, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎక్స్ అఫీషియో సభ్యులు, బీజేపీ నేతలు హాజరయ్యారు. కాగా, మేయర్, డిప్యూటీ మేయర్లపై అవిశ్వాస తీర్మానం పెట్టేందుకు బీఆర్ఎస్ నేతలు సిద్ధమయ్యారు. మేయర్ గద్వాల విజయలక్ష్మితో పాటు డిప్యూటీ మేయర్ శ్రీలత, మరికొంత మంది కార్పొరేటర్లు బీఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరడంతో వీరి రాజీనామాకు పట్టుబట్టాలని బీఆర్ఎస్ నిర్ణయించింది. ఈ క్రమంలో బీఆర్ఎస్‌కు చెందిన గ్రేటర్ ప్రజా ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరు కావాలని నిర్దేశించింది. పార్టీ మారిన మేయర్ రాజీనామా డిమాండ్, ఇతర సమస్యలపై బహిరంగంగా ప్రశ్నించేందుకు బీఆర్ఎస్ నేతలు సిద్ధమయ్యారు.

# నియోజకవర్గానికో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క


హైదరాబాద్ : గ్రామీణ ప్రాంతాల్లోని యువత పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు ప్రతినియోజకవర్గంలో అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్లను ప్రారంభించనున్నట్లు డిప్యూటీ సీఎం మల్లు భట్టి మల్లు విక్రమార్క అన్నారు. పంచాయతీరాజ్‌శాఖ మంత్రి సీతక్కతో కలిసి సచివాలయంలో బడ్జెట్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంఅ ఆయన మాట్లాడుతూ పోటీ పరీక్షల కోచింగ్‌కు నిపుణులైన వారితో ఉచితంగా గ్రామీణ యువతకు శిక్షణ ఇప్పిస్తామన్నారు. నాలుగు నెలల్లో ఈ నాలెడ్జ్ సెంటర్ల నిర్మాణాలు పూర్తవుతాయన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలన్నారు. యువత ఉపాధి లేక ఇబ్బందులుపడుతున్నారని. వారిని అలాగే వదిలేస్తే సమాజం ఇబ్బందిపడుతుందన్నారు. ఫీజు రీయింబ్స్‌మెంట్ పథకం అందుబాటులోకి రావడంతో వేలాది మంది బీటెక్ పూర్తి చేసి.. స్కిల్స్ లేక గ్రామాల్లోనే ఉండిపోతున్నారని.. ఆర్థికంగా ఉన్నవారు, తోడ్పాటు అందిన వారు విదేశాల్లో స్థిరపడుతున్నారన్నారు. గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కొనసాగుతున్న స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను హైదరాబాద్‌కే పరిమితం చేయకుండా మొదట



పాత ఉమ్మడి జిల్లా కేంద్రాల్లో సెంటర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలోని ఉపాధి కల్పన, మార్కెటింగ్ మిషన్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు ఎంతమందికి శిక్షణ ఇచ్చారు.. వారు ప్రస్తుతం ఏం చేస్తున్నారో వివరాలు సేకరించాలని ఆదేశించారు. హైదరాబాద్‌లోని సాఫ్ట్‌వేర్ కంపెనీలతో అనుసంధానం చేసుకొని ఉపాధి కల్పించే అంశంపై దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్భంగా మిషన్ మిషన్ భగీరథ పథకం పనితీరుపై ఈ నెల 15 వరకు నివేదిక ఇవ్వాలని కోరారు. నివేదికను అందరు ఎమ్మెల్యేలకు అందజేసి ఇంటింటికి నీరు అందుతుందా? అన్న విషయాన్ని నిర్ధారించుకోవాలన్నారు. మిషన్ భగీరథ నీటిని వినియోగించుకునే అంశం గ్రామసభల్లో ఓ ఎజెండాగా చేర్చాలని మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. సమావేశంలో పంచాయతీరాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సందీప్ కుమార్ సుల్తానియా, ఆర్థిక శాఖ అదనపు కార్యదర్శి హరిత, పంచాయతీరాజ్ శాఖ అధికారులు దివ్య దేవరాజన్, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ పాల్గొన్నారు.

# జగజీవన్ రాంకు ఘనంగా నివాళి వరంగల్


హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత మాజీ ఉప ప్రధాని బాబు జగజీవన్ రామ్ వర్ధంతి సందర్భగా ఘనంగా నివాళులు అర్పించిన కాంగ్రెస్ నాయకులు...భారతదేశ మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబు జగజీవన్ రాం వర్ధంతి కార్యక్రమం సందర్భంగా నేడు హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాబు జగజీవన్ రామ్ చిత్ర పటానికి వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు ఉ హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం నాయిని ర్లజెందర్ రెడ్డి మాట్లాడుతూ.. జగజీవన్ రామ్ స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘసంస్కర్త. భారత పార్లమెంట్ లో 40 ఏళ్లపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించిన గొప్ప వ్యక్తి. దేశంలో ఎన్నో చట్టాలను ప్రవేశపెట్టిన ఘనత బాబు జగ్జీవన్ రామ్ కె దక్కుతుందని అన్నారు.1957 లో ఎస్.సి. - ఎస్.టి లకు ప్రమోషన్ లలో రిజర్వేషన్ మొదటి సారి అమలులోకి తెచ్చారు.ఆహార మంత్రి గా దేశాన్ని తీవ్ర దుర్భిక్షం కోరం నుండి తప్పించి మొదటిసారి హరిత విప్లవం వైపు నడిపించిన ఘనత బాబు జగ్జీవన్ రామ్ దే అని అన్నారు.ఈ కార్యక్రమంలో టిపిసిసి కార్యదర్శి ఈ.వి. శ్రీనివాస్ రావు, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, ఎస్.డి డిపార్టుమెంటు నేషనల్ కో-ఆర్డి నేటర్ డాక్టర్ పులి అనిల్ కుమార్,. మాజీ కార్పొరేటర్ సుంచు అశోక్, , ౣ ఎస్.సి. డిపార్టుమెంటు డాక్టర్ పి రామకృష్ణ, , మాజీ కార్పొరేటర్ ఏ. నాగరాజు , సీనియర్ కాంగ్రెస్ నాయకులు,



నాయిని లక్ష్మా రెడ్డి, బంక సంపత్ యాదవ్, బండారి జనార్ధన్ గౌడ్, మొహమ్మద్ అంకుష్,, సయ్యద్ అజ్గర్, మహమ్మద్ ఖుర్షీద్,, నల్ల సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్ఎ, మహిళా నాయకులు తదితరలు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ ప్రభుత్వ సలహాదారుడిగా

# కే కేశవరావు నియామకం



హైదరాబాద్ : ఇటీవల కాంగ్రెస్ పార్టీలో చేరిన కే కేశవరావుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక పదవి కట్టబెట్టింది. కాంగ్రెస్ ప్రభుత్వ సలహాదారుడిగా ఆయనను నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ఉత్తర్వులు జారీ చేశారు. పబ్లిక్ అఫైర్స్ సలహాదారుగా ఆయన కొనసాగనున్నారు. కే కేశవరావుకు కేబినెట్ హోదా కల్పిస్తున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.కేకే తన రాజ్యసభ సభ్యత్వానికి గురువారం రాజీనా [redacted] తెలిసిందే. రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్కడ్‌ను కలిసి స్వయంగా రాజీనామా లేఖ అందించారు. ఒకపార్టీ నుంచి పదవి పొ [redacted] చేరినప్పుడు రాజీనామా చేయడం నైతిక బాధ్యత ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున్ ఖర్గే సమక్షంలో కేకే కాంగ్రెస్ కండువా [redacted] పదవీకాలం ముగిసేందుకు ఇంకా రెండేండ్ల సమయం ఉన్నది. దీంతో పీసీసీ చీఫ్ పదవి ఆశించి భంగపడిన నేతలు, ఎం [redacted] దక్కని సీనియర్ నాయకులు ఆ సీటుపై ఆశలు పెట్టుకున్నారు. అయితే, వీరి ఆశలు నెరవేరేలా కనిపించడం లేదు.

# సంపాదకీయం

శనివారం 06-07-2024

## తెలుగు రాష్ట్రాల సమస్యలపై సత్వరం స్పందించాలి

పేరుకు ఎన్‌డిఎ ప్రభుత్వం అయినా పూర్తి మెజార్టీతో బిజెపికి ఉండడంతో గత పదేళ్లుగా బిజెపి చెప్పిన విధంగానే ప్రభుత్వం నడిచింది. ఇంతకాలం దాని మాటే సాగుతూ వచ్చింది. అయితే ఇప్పుడు ఎన్‌డిఎ పక్షాలది పైచేయిగా ఉంది. ఈ క్రమంలో బడ్జెట్‌కు ముందు ఇరు తెలుగు రాష్ట్రాల సిఎంలు, మంత్రులు ప్రధాని మోడీ సహా, కేంద్రమంత్రులను కలిశారు. బడ్జెట్‌లో కేటాయింపులు పెంచాలని కోరారు. విభజన సమస్యలను పరిష్కరించాలని విన్నవించారు. తెలంగాణ పరిస్థితి ఎలా ఉన్నా ఎపి సిఎం చంద్రబాబు మాటకు విలువ ఇస్తారా లేదా అన్నది చూడాలి. నష్టపోయిన ఎపిని ఆదుకోవాలని చంద్రబాబు అభ్యర్థిం చారు. గత రెండ్రోజులుగా ఢిల్లీలో మకాం వేసిన చంద్రబాబు ప్రధాని మోడీ, నిర్మలా సీతారామన్, రాజ్‌నాథ్ సింగ్, నడ్డా తదితరులను కలిసి ఎపికి ఇతోధిక సాయం అందించాలని కోరారు. ఇదే తరహాలో తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి కూడా ప్రధాని మోడీ, కేంద్రమంత్రులను కలిసి విన్నవించారు. ఇలాంటి విషయాల్లో ఇక దాటవేత ధోరణులు పనికిరాదు. నేరుగ ఆసాయం అందించాలి. ఇరు తెలుగు రాష్ట్రాల పురోగతికి తోడ్పడాలి. ఇంతుకుముందు మిత్రపక్షాలుగా ఉన్న కొన్ని పార్టీలు కేవలం నామమాత్రంగా ప్రభుత్వంలో కొనసాగాయి. దీంతో మోడీ నిర్ణయాలను ప్రశ్నించలేక పోయారు. ఇప్పుడలా ఉంటుందా లేదా అన్నది త్వరలోనే తేలనుంది. బడ్జెట్ కేటాయింపులతో పాటు, రాష్ట్రాలు ప్రతిపాదించే అంశాలకు ఏ మేరకు విలువ ఇస్తారన్నది కూడా చూడాలి. తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి కూడా ప్రధాని మోడీని, కేంద్రమంత్రులను కలిసి పలు అంశాలను ప్రస్తావించారు. ఇవి ఏ మేరకు అమలు చేస్తారన్నది కూడా చూడాలి. గతంలో ఎన్‌డిఎ పక్షాల సమావేశాలు..చర్చలు ఉండేవి. వాజ్‌పేయ్ హయాంలో అన్ని పక్షాలను కలుపుకుని పోయే అవకాశం ఉండేది. పార్టీలో కూడా చర్చలు ఉండేవి. కానీ మోడీ పగ్గాలు చేపట్టాక గత పదేళ్లలో అలాంటి అవకాశం లేదు. పార్టీలోనూ, ప్రభుత్వంలోనూ ఏకపక్ష నిర్ణయాలపై ఎవరిని అడగాలో ఎవరికీ తెలియదు. పూర్తి మెజార్టీతో నరేంద్రమోడీ అధికారం చేపట్టిన తరవాత పదేళ్లుగా ఎన్‌డిఎ పార్టీలకు సంకటంగా మారింది. సొంత పార్టీలోనూ ఆయనను ఎదరించేవారు కరువయ్యారు. దీంతో ప్రధానిగా మోడీ నిర్ణయాలు తీసుకుం టున్నారే తప్ప వాటి పర్యవసానాలను పరిశీలించలేదు. దీంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నా వాటిని పట్టించుకోకుండా ఆర్థిక సంస్కరణల పేరుతో బురిడీ కొట్టించారు. ఇప్పుడు ఎన్‌డిఎ పక్షాలది కొంత మెరుగ్గా ఉంది. వారికి ప్రశ్నించే అవకాశం ఉంది. ముఖ్యంగా ఎపి సిఎం చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు నిలదీసే అవాకాశం ఉంది. నితీశ్ కుమార్‌కు కూడా అంతే అవకాశం ఉంది. ఈ క్రమంలో ఆయా రాష్ట్రాలు ప్రతిపాదించే అంశాలను మోడీ ఎలా పరిష్కరిస్తారో చూడాలి. అమరావతి నిర్మాణం, పోలవరం, విశ్వాఖ ఉక్కు ఫ్యాక్టరీల విషయంలో వ్యూహం ఎలా ఉండబోతున్నదే చూడాలి. మోడీ ఏకపక్ష నిర్ణయాల కారణంగానే మొన్నటి ఎన్నికల్లో ప్రజలు తగిన విధంగా తీర్పు ఇచ్చారు. అయితే తనకు బలముందున్న ధోరణి ప్రవర్తిస్తే ప్రజలు తమకు సమయం వచ్చినప్పుడు తమ నిర్ణయం తీసుకంటారని రుజువు చేశారు. దేశంలో దారుణమైన పరిస్థితులు ఉన్నాయి. వ్యక్తిగతంగా నష్టపోయే ప్రమాదేమీ మోడీకి లేకపోవచ్చు. ఇలా ఒంటెద్దు పోకడలతో పోతే నష్టపోయేది బిజెపి మాత్రమే. నియంతృత్వ పోకడలు విడనాడకుంటే వాజ్‌పేయి, అద్వానీ లాంటి అతిరథ మహారథులు తీర్చిదిద్దిన బిజెపికి ఎదురీత తప్పకపోవచ్చు. తెలంగాణలో బిజెపిని వ్యతిరేకించే వారు మళ్లీ కాంగ్రెస్ పంచన చేరుతున్నాయని, వ్యక్తులు కూడా చేరుతారని గమనించాలి. పప్పు ముద్దంటూ రాహుల్ ను ఇంతకాలం విమర్శిస్తూ వచ్చిన నేతలకు కర్నాటక ఫలితాలు చెంపదెబ్బకొట్టి చూపాయి. ఈ ప్రమాదాలను బిజెపి ద్వయం గుర్తించడం లేదు. ఇంకా కాంగ్రెస్‌ను విమర్శిస్తూ పోవడం కన్నా ప్రజలను గుర్తించి పనిచేసుకుంటూ పోవాలి. ఇకపోతే పెద ధోరణిలో మోడీ కూడా మిత్రపక్షాలను పెద్దగా పట్టించుకోకపోతే ముప్పు వాటిల్లే ప్రమాదం లేకపోలేదు. ఇకనుంచయినా ఎన్‌డిఎ పక్షాలతో చర్చించి నిర్ణయాలు తీసుకోవడం మంచిది. ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంపై గతంలో టీడీపీ అసంతృప్తి వ్యక్తం చేసినా దానికి తగ్గట్లుగా కార్యాచరణకు దిగలేదు. వాజపేయి హయాంలో ఎన్డీఏ నిర్మాణం జరిగినా అప్పుడు రాష్ట్రాలకు విలువ ఉండేది. కానీ మోదీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రాలకు అవకాశాలు దక్కడం లేదు. ప్రధాని మోదీ అనుసరిస్తున్న నిరంకుశ నిర్లక్ష్య వైఖరి వల్లే ఈ పరిస్థితి తలెత్తింది. విపక్షాలు ఏకతాటిపైకి రావడంతో బీజేపీకి కొంత బలం తగ్గింది. పూర్తిస్థాయి మెజార్టీని సంపాదించుకోలేక పోయింది. ఏపీ విభజన జరిగినపుడు ప్రత్యేక హోదా కల్పిస్తామని పార్లమెంటు వేదికపైనే వాగ్దానం చేశారు. దాన్ని అమలు చేయకపోవడం సరైనది కాదు. బీజేపీ సంకీర్ణ ధర్మాన్ని పాటించకుండా బెదరింపు ధోరణిలో ప్రవర్తించింది.మోడీ వ్యవహార శైలి ఇలాగే ఉంటే దేశంలో బిజెపికి ఎదురీత తప్పకపోవచ్చు. అందువల్ల ఇప్పుడు రాష్ట్రాలను, ఎన్‌డిఎ పక్షాలను విశ్వాసంలోకి తీసుకోవాలి. రాష్ట్రాల్లో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి.. ఇరు రాష్ట్రాల సిఎంలు ఇచ్చిన వినతి పత్రాలపై సత్వర చర్యలు తీసుకోవాలి. అది రాష్ట్రాల పురోగతిలో ప్రభావం చూపగలదు. అందుకు మోడీ వేగంగా నిర్ణయాలు తీసుకోవాలి.

## మంజీరా ను తెగతోడేస్తున్న ఇసుకసురులు..?

-- అడ్డు అదుపు లేకుండా అక్రమ ఇసుక రవాణా
-- చూసిచూడన్నట్లు వ్యవహరిస్తున్న అధికారులు
-- జిల్లా కొత్త పాలనాధికారితోనైనా వ్యవహారం గట్టెక్కేనా...?




కామారెడ్డి జిల్లా బిచ్కుంద (లోకం తీరు) జూలై 6 కామారెడ్డి జిల్లాలో ఇసుక రవాణాకు అడ్డూ అదుపు లేకుండా పోయింది. పట్టపగలే అక్రమంగా ఇసుకరవాణా చేస్తున్నా పట్టించుకునే వారే కరవయ్యారు. అధికారుల కళ్లెదుటే ఆ దందా సాగుతున్నా కళ్లకు కట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. వందలాది లారీలు పరిమితికి మించి బరువుతో రోడ్లపై పరుగులు తీస్తుండడంతో రోడ్లు దెబ్బతింటున్న అధికారులకు పట్టడం లేదు. జిల్లాలో అక్రమ ఇసుక రవాణాపై లోకం తీరు న్యూస్ ప్రత్యేక కథనం.....! కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని హస్గుల్, ఖద్గాం ఇసుక క్వారీల నుంచి వే బిలులు లేకుండా జోరుగా అక్రమ ఇసుక రవాణా సాగుతుంది. అయినా అధికారులు ఇవేమి పట్టించుకోకపోవడం గమనార్హ:. దీనికి తోడు ఓవర్ లోడ్ లతో వాహనాలు వెల్లడంతో పలు చోట్ల లారీలు దిగబడుతున్నాయి. పరిమితికి మించి బరువుతో రోడ్లపై ఇసుక తరలిస్తుండటంతో రహదారులు దెబ్బతింటున్నాయి. హస్గుల్, కుర్లా, ఖత్‌గావ్ గ్రామ సమీపంలోని మంజీరా నుంచి నిత్యం వందలాది లారీల్లో అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్నారు. భారీ ఎత్తున అక్రమ ఇసుక రవాణా జరుగుతున్న అటు వైపు నాయకులు గాని, అధికారులు గాని కన్నెతి చూడటం లేదు. మా ఇసుక దందాను ఎవరూ ఆపలేరంటూ బహిరంగంగా విమర్శలు చేయడం పట్ల అధికారుల సహాయ సహకారాలు ఏ విధంగా వారికి అందుతున్నాయో మనకు అర్థం అవుతుంది.వే బిల్లులు ఉన్న వాటికి ఆలస్యం..? అక్రమ ఇసుక రవాణా దారులు క్వారీలలో వే బిల్లులతో వచ్చే లారీలను ఒకటి, రెండు రోజులు ఆపుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. దానికి తోడు జీరో వే బిల్లులతో భారీగా అక్రమంగా ఇసుక తరలిస్తున్నారు. పర్యవేక్షించాల్సిన అధికారులు పట్టన్నట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలున్నాయి. ఇప్పటికైనా ఇసుక అక్రమ రవాణాపై అధికారులు దృష్టిసారించాలని స్థానికులు కోరుతున్నారు.

## పట్టణ కేంద్రంలో బాబు జగ్జీవన్ రాం వర్ధంతి




కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 06కామారెడ్డి పట్టణ కేంద్రంలోని హరిజనవాడలో శనివారం 6 జూలై 2024 రోజున బాబు జగ్జీవన్ రాం దేశ ఉప ప్రధానమంత్రి 38 వ వర్ధంతి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బాబు జగ్జీవన్ రావ్ అణగారిన వర్గాల కులాలకు ఎన్నో సేవలు అందించిన గొప్ప వ్యక్తి, అటువంటి మహానీయుని ఆత్మకు శాంతి చేకూరాలని మాదిగ రాజకీయ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ ఘన నివాళి అర్పించారు. కామారెడ్డి జిల్లాలో వర్ధంతిలు, జయంతులు అన్ని వర్గాల కులాల ఆశాజ్యోతి జయంతులు జరుపుకోవడం జరుగుతుంది. ముఖ్యంగా బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రాం ఎంతో దళిత బహుజన వర్గాలకు కృషి చేసిన జాతిపితలు అని ప్రతి ఒక్కరు మర్చిపోవద్దని మాదిగ రాజకీయ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) విజ్ఞప్తి చేశారు. అంబేద్కర్ కాలనీ, హరిజనవాడ, పోచమ్మ గుడి వాడలో ఆయనకు పెద్ద ఎత్తున ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చిట్యాల సాయన్న, రాష్ట్ర ఉపాధ్యక్షులు బాగయ్య మాదిగ బాబు జగ్జీవన్ రావు వర్ధంతి పూలమాల చేసి ఘన నివాళి అర్పించారు. ఇందులో ఎమ్మార్పీఎస్ నాయకులు, మహిళలు, కొత్తూరి బూదయ్య, దయానంద్, కోటి అశోక్, కొత్తూరు గంగయ్య, ఎల్లయ్య, కృష్ణ, మధు, రంజిత్, నరసవ్వ, జమిాల, భారతి, నరసవ్వ, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ కేంద్రంలో బాబు జగ్జీవన్ రాం వర్ధంతి

కామారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 06కామారెడ్డి పట్టణ కేంద్రంలోని హరిజనవాడలో శనివారం 6 జూలై 2024 రోజున బాబు జగ్జీవన్ రాం దేశ ఉప ప్రధానమంత్రి 38 వ వర్ధంతి ఎమ్మార్పీఎన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బాబు జగ్జీవన్ రావ్ అణగారిన వర్గాల కులాలకు ఎన్నో సేవలు అందించిన గొప్ప వ్యక్తి, అటువంటి మహానీయుని ఆత్మకు శాంతి చేకూరాలని మాదిగ రాజకీయ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ ఘన నివాళి అర్పించారు. కామారెడ్డి జిల్లాలో వర్ధంతిలు, జయంతులు అన్ని వర్గాల కులాల ఆశాజ్యోతి జయంతులు జరుపుకోవడం జరుగుతుంది. ముఖ్యంగా బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రాం ఎంతో దళిత



బహుజన వర్గాలకు కృషి చేసిన జాతిపితలు అని ప్రతి ఒక్కరు మర్చిపోవద్దని మాదిగ రాజకీయ పోరాట సమితి (ఎమ్మార్పీఎస్) విజ్ఞప్తి చేశారు. అంబేద్కర్ కాలనీ, హరిజనవాడ, పోచమ్మ గుడి వాడలో ఆయనకు పెద్ద ఎత్తున ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చిట్యాల సాయన్న, రాష్ట్ర ఉపాధ్యక్షులు బాగయ్య మాదిగ బాబు జగ్జీవన్ రావు వర్ధంతి పూలమాల చేసి ఘన నివాళి అర్పించారు. ఇందులో ఎమ్మార్పీఎస్ నాయకులు, మహిళలు, కొత్తూరి బూదయ్య, దయానంద్, కోటి అశోక్, కొత్తూరు గంగయ్య, ఎల్లయ్య, కృష్ణ,మధు,రంజిత్,నరసవ్వ,జమిాల,భారతి,నరసవ్వ,తదితరులు పాల్గొన్నారు.

## బోదేపల్లి గ్రామం లో సమయపాలన పాటించని కార్యదర్శి, కారోబార్



బాల్కొండ జులై 06 (లోకం తీరు )బాల్కొండ మండలం బోదెపల్లి గ్రామ పంచాయితీ లో పని చేస్తున్న కరొబార్ విధులకు వెళ్లకుండా అతను సత్య యూట్యూబ్ లో న్యూస్ కవర్ చేయడం జరుగుతుంది, కరొబార్ రిపోర్టర్ గా పని చేయవచ్చ, రిపోర్టర్ గా న్యూస్ కవర్ చేయడానికి వెళ్తే మరి గ్రామపంచాయతీలో కరొబార్ పని ఎవరు చేయాలి,కరొబార్ గ్రామ పంచాయతీ లో ఉదయం ఉండకుండా న్యూస్ కవర్ చేయడని కి వెళ్లడం ప్రజలకు ఆశ్చర్యం కలిగిస్తుంది. గ్రామపంచాయతీలో ప్రజలకు అందుబాటులో ఉండకుండా అతని ఇష్ట రాజ్యాం చేస్తున్నాడు సమయపాలన పాటించకుండా అతనికి ఇష్టం వచ్చినట్లు వచ్చి వెళ్లడం జరుగుతుంది, ఇట్టి విషయము ఒక రిపోర్టర్ పంచాయతీ కార్యదర్శిని అడగగా అది ఆయన ఇష్టం ఎప్పుడన్నా రావచ్చు ఏదైనా చేసుకోవచ్చు నాకు అవసరం లేదు అతను ఏ పని చేసినా చేయకున్నా నాకు ఎలాంటి అవసరం లేదు అని తెలుపడం జరిగింది ,ఏదైనా ఉంటే పై అధికారులకు కంప్లైంట్ ఇచ్చుకోవచ్చు అని తెలుపడం జరిగింది. రిపోర్టర్లు నన్ను ఏమి అడగకూడదు అని హెచ్చరించడం జరిగింది, మరి గ్రామపంచాయతీలో ఎవరుంటారు ఏ విషయమైనా తెలుసుకోవాలంటే ఎవరిని అడగాలి అనేది ఒక క్లిష్ట పరిస్థితి ఏర్పడుతుంది ,కాని బోదెపల్లి గ్రామపంచాయతీలో జరుగు తున్న పనులు వింతగా అనిపిస్తున్నాయి రాష్ట్రంలో ఏ గ్రామ పంచాయతీ లేని విధంగా ఇష్ట రాజ్యాంగ నడిపిస్తున్నారు, సమయపాలన పాటించడం లేదు ప్రజలకు అందుబాటులో ఉండడం లేదు గ్రామంలో పరిశుభ్రత ఇష్ట రాజ్యాంగ పాటిస్తున్నారు, పై అధికారులు స్పందించి పంచాయతీ కార్యదర్శి మరియు కరొబార్ పై చర్యలు తీసుకోవాలని కోరు తున్నారు, వివరణ:- ఎంపీడీవో విజయభాస్కర్ రెడ్డి మాట్లాడుతూఇట్టి విషయము తెలుసుకొని వారి పైన చర్యలు తీసుకుంటానని ఇలాంటివి గత కొన్ని రోజుల క్రితం కరొబార్, పంచాయతీ కార్యదర్శి ల పై ఫిర్యాదులు వస్తున్నాయని తెలిపారు, కరొబార్ పని చేయాలి లేకపోతే విలేకర్ పని చేయాలి ఏదో ఒకటి చేయాలి అని తెలిపారు, కరొబార్ విలేకరి పని చేయరాదు అని తెలిపారు. వీరి పైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ విషయాన్ని బోదేపల్లి గ్రామ ప్రత్యేక అధికారికి కూడా తెలుపడం జరిగిందని తెలిపారు.

## కరెంటు తీగలకు చెట్టేత్తు ప్రమాదం. ట్రాన్స్ కో అధికారులు జర చూడండి.



బాన్సువాడ/కోటగిరి (లోకం తీరు) జూలై 6:-బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండల కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ వద్ద కరెంట్ తీగలపై చెట్టు కొమ్మలు ఏపుగా పెరిగి ప్రమాదాలకు నిలయంగా మారింది.ఏ సమయంలో ఎలాంటి ప్రమాదం జరుగుతుందోనని కాలనీ వాసులు భయం గుప్పెట్లో భయాందోళన చెందుతున్నారు.ప్రస్తుత వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొని కోటగిరి ట్రాన్స్ కో అధికారులు తక్షణమే స్పందించి కరెంటు తీగలకు పొంచి ఉన్న చెట్టేత్తు ప్రమాదాన్ని నివారించాలని వినాయక్ నగర్ కాలనీవాసులు కోరుకుంటున్నారు

## ధరణి... మారని ధోరణి

నిజామాబాద్, జూలై 6, (న్యూస్ పల్స్)బీఆర్ఎస్ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ధరణి అక్రమాల పుట్టగా తయారయింది. అందుకే కాంగ్రెస్ సర్కార్ ధరణి ప్రక్షాళన చేపట్టింది. అందులో భాగంగానే స్పెషల్ డ్రైవ్ చేపట్టింది. అయితే భూ సమస్యలు పరిష్కరించేందుకు పారదర్శకంగా ధరణి పోర్టల్‌ను తీర్చిదిద్దినా ..వివిధ దశల్లో దరఖాస్తుల పరిశీలనలో జాప్యం జరుగుతోంది. ఉమ్మడి జిల్లాలో ఇప్పటికే దాదాపు 61,019 దరఖాస్లులు పెండింగ్ లో ఉన్నాయి. వరుస ఎన్నికలకు తోడు రెవెన్యూ అధికారుల బదిలీ, కొత్తగా వచ్చిన అధికారులు వీటి పరిష్కారానికి అంతగా ఆసక్తి చూపక పోవడంతో దరఖాస్తుల సంఖ్య పేరుకుపోయింది. కలెక్టర్లు లేదా ఇతర రెవెన్యూ అధికారులు మారితే చాలు.. ఫైల్స్ అన్నీ తిరిగి వెనక్కి పంపించేస్తున్నారు మరోపక్క ధరణి సమస్యలను పరిష్కరించాలని సమీక్షలు నిర్వహిస్తున్నా ఫలితం లేకుండా పోతోంది.వ్యవసాయ భూముల రక్షణకు తీసుకువచ్చిన ధరణి చట్టం రైతుల పాలిట శాపంగా మారింది. అయితే ఇందులో మార్పులు చేయడానికి కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. చట్టంలోనే కాదు దానిని అమలు చేసే అధికారుల్లో అక్రమార్కులు తయారయ్యారు. అందులోని లోసుగులను అనుకూలంగా మల్చుకొని రైతులను ముప్పు తిప్పలు పెడుతున్నారు ప్రతి స్లాట్ బుకింగ్ కు ఒక రేటుగా నిర్ణయించి కంప్యూటర్ ఆపరేటర్ ద్వారా అధికారులు దండుకుంటున్నట్లు తెలిసింది. కిందిస్థాయి అధికారి నుంచి పై స్థాయి అధికారి వరకు పైసలిస్తేనే పనులు జరుగుతాయనే ఆరోపణ లు ఉన్నాయి. ఇటీవల వీణవంక రెవెన్యూ కార్యాలయంలో ఓ మహిళ అమెరికాలో ఉండగా ఆమెకు చెందిన 22 గంటల భూమిని ఫోర్జరీ చేసి ఇతరులకు రిజిస్ట్రేషన్ చేశారని ధరణి ఆపరేటర్ భూమి కొనుగోలు చేసిన వ్యక్తితో పాటు మరో ఇద్దరిపై కేసు నమోదు అయింది .ఈ విషయంలో తహశీసిల్దార్ తిరుమల రావు, డిప్యూటీ తహశీల్దార్ శ్రీనివాస్ రెడ్డి ,ధరణి ఆపరేటర్ అరుణ్ లను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేశారు.ధరణి సెక్షన్లో కొన్ని జిల్లాలలో అన్ని రెవెన్యూ డివిజన్ పరిధిలోని మండలాల్లో రాజకీయ నేతలు, దళారులు, వ్యాపారులకు మాత్రమే పనులు సాఫీగా సాగుతున్నాయి. సామాన్యులకు చుక్కెదురే అవుతుంది. నెలల తరబడి తిరిగినా ఫైల్ కదడం లేదు. అసలు సమస్య ఏమిటో ఎవరు చెప్పరు. ఐదు గుంటల కోసం స్లాట్ బుక్ చేస్తే చేయరాదు అంటూ కొర్రీలు పెట్టి వారి దగ్గర డబ్బులు గుంజుతారు.కలెక్టర్లు లేదా ఇతర రెవెన్యూ అధికారులు మారితే చాలు.. శాసన సభ ఎన్నికల సమయంలో కొన్ని జిల్లాలకు కలెక్టర్లు మారారు. కొత్త కలెక్టర్ వచ్చినప్పుడల్లా ధరణి దరఖాస్తులను తిరిగి వెనక్కీ పంపించేస్తుంటారు. అలాగే రెవెన్యూ ఉన్నతాధికారులు మారినప్పుడు కూడా ఇలానే జరుగుతోంది. ఇప్పటి వరకూ కలెక్టర్లు మారినప్పుడల్లా ఫై?ల్స్ తిరిగి పంపిండంతో తహసీల్దారు స్థాయిలో ధరణి దరఖాస్తులు పెద్ద మొత్తంలో పెండింగ్‌లో ఉన్నట్లు కనిపిస్తున్నాయి.తెలంగాణ పరిధిలో అనేక జిల్లాలలో వేలసంఖ్యలో భూ సమస్యలు అపరిష్కృ తంగానే మిగిలిపోయాయి. ఈ క్రమంలో ధరణి దరఖాస్తుల అమోదం, తిరస్కరణలకు సంబంధించి కలెక్టర్లకు మాత్రమే ఉన్న అధికారాలను విభజించారు. మండలాల వారీగా స్పెషల్ డ్రైవ్‌లు చేపట్టి తహసీల్దార్లు అసైన్డ్ భూములతో పాటు అన్ని రకాల వారసత్వ బదిలీ ప్రక్రియలు, భూ సమస్యలకు సంబంధించిన వినతులు, తదితర సమస్యలను తహసీల్దార్లు పరిశీలించనున్నారు. మరికొన్ని సమస్యలను ఆర్డీవో పరిష్కరించనున్నారు. ధరణిలో తప్పొప్పుల సవరణ, నిషేధిత జాబితా, దస్త్రాల ఆధునికీకరణ తదితర అంశాలపై వచ్చిన ఫిర్యాదులను మండల, జిల్లా స్థాయిలోనే పరిష్కరించేలా అదేశాలిచ్చినా? ఫలితం లేకుండా పోతుంది.

## పౌరసరఫరాల అక్రమాలపై నజర్

### పక్కదారి పడుతున్న బియ్యంపై ఆరా

హైదరాబాద్,జూలై6: ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు సరఫరా చేస్తున్న నిత్యావసర సరకుల అక్రమ రవాణాకు అడుకట్ట వేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించింది. వివిధ స్థాయిల్లో కొనసాగుతున్న అక్రమ దందాకు చెక్‌పెట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాన్ని పటిష్టం చేసే పనిలో ఉన్నట్లు సమాచారం. ప్రభుత్వ, ప్రైవేట్ గోదాంలను నిరంతరం పరిశీలించి బియ్యం పక్కదారి పట్టకుండా చర్యలకు ఉపక్రమించారు. ఆక్రమణదారులపై చర్యలు తీసుకున్నా మార్పు రాకుండా అలాగే రవాణా చేస్తే పీడీ యాక్టు కింద కఠిన చర్యలు చేపడతారు. అవసరమైతే రైసుమిల్లర్స్, రవాణా గుత్తే దారులపై చర్యలు తీసుకుంటారు. ప్రస్తుతం పౌరసరఫరాల శాఖకు సంబంధించిన అధికారులు అక్కడక్కడ దాడులు నిర్వహించినప్పటికి పూర్తిస్థాయిలో అక్రమ రవాణా అరికట్టలేక పోతున్నారు. దీంతో అన్ని జిల్లాలకు పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. పలు అవినీతి అరోపణలను ఎదుర్కొంటున్న పౌరసరఫరాల శాఖ పనితీరును మెరుగుపరచడంతో పాటు ఆ వ్యవస్థను పటిష్టం చేసేందుకు కఠిన చర్యలు తీఉకుంటున్నారు. ధాన్యం సేకరణలో రైతుకు కనీస మద్దతు ధర, సీఎంఆర్ పథకం కింద బియ్యానికి మెరుగుపెట్టడం, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతిగృహాలు, ఇతర పథకాలకు పౌరసరఫరాల సంస్థ రైసుమిల్లర్ల నుంచి సన్నబియ్యం కొనుగోలు చేస్తోంది. ఏటా సుమారు రూ. 10 వేల కోట్లకు పైగా వ్యాపార కార్యకలాపాలు కొనసాగిస్తున్న శాఖలో అధికారులు, సిబ్బంది కొరతతో పాటు నిర్లక్ష్యంతో వందల కోట్ల రూపాయల సరకులు పక్కదారి పడుతున్నాయి. సరకులను పక్కదారి పట్టిస్తున్న అక్రమదారులను గుర్తించినా స్థానిక అధికారులు వారిపై చర్యలు తీసుకోకుండా ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారు. దీంతో యథేచ్ఛగా జరుగుతున్న అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక నిఘా బృందాన్ని ఏర్పాటు చేసింది. రాష్ట్రంలో ఐదు బృందాలతో ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం ఏర్పాటు చేస్తూ పౌరసరఫరాల శాఖ నుంచి ఉత్తర్వులు వెలువడ్డాయి. రైసుమిల్లుల యాజమానులు, బియ్యం రవాణా గుత్తేదార్లు, చౌక ధరల దుకాణ డీలర్ల అక్రమాలను అరికట్టడమేగాక నాణ్యమైన సరకులను సరఫరా చేయడం కోసం ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం గట్టిగా పనిచేస్తోంది. పౌర సరఫరాల విభాగంలో వివిధ స్థాయిలో వాటి పనితీరుపై తనిఖీలు నిర్వహిస్తారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**హైకోర్టు జడ్జి సుజోయ్ పాల్ హితవు**
**న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు**


















నిజామాబాద్, జూలై 06(లోకంతీరు) : భవిష్యత్తును అంధకారంగా మారుస్తూ జీవితాన్ని నాశనం చేసే మత్తు పదార్థాలు, మాదకద్రవ్యాలకు ప్రతి ఒక్కరు దూరంగా ఉండాలని రాష్ట్ర హైకోర్టు జడ్జి, తెలంగాణ రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ సుజోయ్ పాల్ హితవు పలికారు. ప్రత్యేకించి ఉజ్వల భవిత కలిగిన విద్యార్థులు మత్తు పదార్థాల వైపు మళ్లకుండా, తమ లక్ష్యం దిశగా అకుంఠిత దీక్షతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నిజామాబాద్ జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాల నిర్మూలన అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. జస్టిస్ సుజోయ్ పాల్ ముఖ్య అతిథిగా విచ్చేయగా, హైకోర్టు జడ్జి శ్రీసుధ, రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ సభ్య కార్యదర్శి పంచాక్షరీ, జిల్లా సెషన్స్ జడ్జి సునీత కుంచాల, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో హైదరాబాద్ జోనల్ డైరెక్టర్ సచిన్ గోర్పడే, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జస్టిస్ సుజోయ్ పాల్ మాట్లాడుతూ, తాము చదువుకునే రోజుల్లో విద్యార్థుల ఆత్మహత్యలు ఉండేవి కావని, డ్రగ్స్ అనే పదమే వినిపించేది కాదన్నారు. కానీ నేడు అనేకమంది విద్యార్థులు డ్రగ్స్ కు అలవాటుపడి మానసిక కుంగుబాటుకు లోనవుతూ బలవన్మరణాలకు పాల్పడుతుండడం ఆందోళన కలిగించే అంశంగా మారిందన్నారు. అందుబాటులోకి వచ్చిన అధునాతన సాంకేతికత, సమాచార విప్లవంతో విజ్ఞాన పరమైన అనేక అంశాలను తెలుసుకునే వెసులుబాటు ఏర్పడిందని, అదే సమయంలో యువత, విద్యార్థులు పెడద్రోవ పట్టేందుకు కూడా ఇవి కారణభూతంగా నిలుస్తున్నాయని అభిప్రాయపడ్డారు. స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పర్చుకుని నిరంతర కృషి, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో గమ్యం దిశగా ముందుకు సాగాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. లక్ష్యం వైపు పయనించే క్రమంలో ఎదురయ్యే అపజయాలు, ప్రతీకూల పరిస్థితులను చూసి ఎంతమాత్రం వెనుకంజ వేయకూడదని, జీవితంలో గెలుపోటములు ఒకే నాణానికి రెండు పార్శ్వాలు వంటివని ఉద్బోధించారు. విద్యార్థి దశ నుండే క్రీడలు,వ్యాయామాలువంటివి ఆచరిస్తే, గెలుపోటములను సమానంగా స్వీకరించేమానసిక స్థైర్యం అలవడుతుందని అన్నారు. వివిధ రంగాలలో ఉన్నత స్థానాలకు చేరిన వారిని స్ఫూర్తిగా తీసుకుంటూ, మన లోపాలను సరిదిద్దుకుని ముందుకెళ్తే తప్పనిసరిగా అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవచ్చని హితబోధ చేశారు. హైకోర్టు జడ్జి పి.శ్రీసుధ మాట్లాడుతూ, బాధ్యతల భారం తెలియని నేటి తరం పిల్లలు, చిన్నచిన్న కారణాలకే మానసిక సమతుల్యాన్ని కోల్పోతున్నారని, అలాంటి వారు ఎంతోసులభంగా డ్రగ్స్ వైపు మొగ్గుచూపుతూ వాటికి బానిసలుగా మారి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు మత్తు పదార్థాలపట్ల అప్రమత్తంగాఉంటూ,తమను తాము పరిరక్షించుకోవాలని సూచించారు. ఎవరైనా డ్రగ్స్ కు అలవాటుపడినట్లు గమనిస్తే, వెంటనే వారి తల్లిదండ్రులకు ఈ విషయాన్ని తెలియజేయాలని, దీనిని సామాజిక బాధ్యతగా గుర్తించాలని సూచించారు.ఈ సందర్భంగా మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాలు, వాటికి దూరంగా ఉండేందుకు అనుసరిం చాల్సిన పద్ధతులు, డ్రగ్స్ వినియోగం, వాటిని కలిగి ఉండడం వల్లఎదుర్కోవాల్సివచ్చే శిక్షలు తదితర అంశాల గురించి నార్కోటిక్ కంట్రోల్ బ్యూరో హైదరాబాద్ జోనల్ డైరెక్టర్ సచిన్ గోర్పడే పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా సవివరంగా తెలియజేశారు. డ్రగ్స్ శారీరక, మానసిక దౌర్బల్యతను కలిగించడమే కాకుండా, సమాజానికి కూడా ఎంతోహానికారకంగామారాయనిఅన్నారు. కాగా, జిల్లాన్యాయ సేవాధికారసంస్థఆధ్వర్యంలోచేపడుతున్న సామాజిక కార్యక్రమాల గురించిజిల్లా జడ్జి సునీత కుంచాల వివరించారు. ఈ సదస్సులో న్యాయాధికారులు,వివిధ పాఠశాల, కళాశాలల విద్యార్థిని, విద్యార్థులు, ఆయా శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

## అమ్మ పేరుతో ఒక మొక్కను నాటండి
## మండలాధ్యక్షులు ప్రకాష్ పటేల్



బాన్సువాడ/కోటగిరి(లోకం తీరు) జూలై 6:-అమ్మ పేరుతో ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటాలని పోతంగల్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు ప్రకాష్ పటేల్ కోరారు. శనివారం పోతంగల్ మండల కేంద్రంలో శ్యాం ప్రసాద్ ముఖర్జీ జన్మదినం పురస్కరించుకొని ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ పిలుపుమేరకు అమ్మ పేరుతో ఒక మొక్క అనే కార్యక్రమాన్ని మండల బిజెపి పార్టీ ఆద్వర్యంలో ప్రారంభించి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.ప్రపంచంలో మానవాళ్ళికి ఆక్సిజన్ అత్యంత అవసరం.నేడు ఆ ఆక్సిజన్ కలుషితమైపోతుందన్నారు. కావున ప్రతి ఒక్కరు దేశ ప్రధాని మోడీ పిలుపుమేరకు మాతృమూర్తులు తమ బిడ్డలను ఎలా సంరక్షించుకుంటారో అలానే ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటి మాతృమూర్తివలె మొక్కలను సంరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి మోర్చా నాయకులు మక్కయ్య, బాన్సువాడ అసెంబ్లీ కన్వీనర్ గురుగుట్ల శ్రీనివాస్,పోతంగల్ సొసైటీ చైర్మన్ శాంతిశ్వర్ పటేల్, బిజెపి నాయకులు మక్కయ్య, దిగంబర పటేల్,హరి పటేల్, సురేష్,కిరణ్ సేట్,గణేష్ పటేల్, నాగనాథ్ పటేల్,లక్ష్మణ్ శ్రీకాంత్, బస్వంత్, అశోక్,గంగుబాయ్, నైముద్దీన్,గంగాధర్,ఎం.శంకర్, రమేష్,పవన్,సాయిలు,సునీల్, రాజు,వినోద్,గిరిధర్,తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల నివారణకు ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలి

**రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కమిషనర్ ఆర్.వి.కర్ణన్**




నిజామాబాద్, జూలై 06 (లోకంతీరు): వర్షాకాలంలో ప్రబలే సీజన్ వ్యాధులను నివారించేందుకు ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలని రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కమిషనర్ ఆర్.వి.కర్ణన్ అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో శనివారం వైద్య ఆరోగ్యశాఖతో పాటు పంచాయతీరాజ్, మున్సిపల్ తదితర శాఖల అధికారులతో సీజనల్ వ్యాధుల నియంత్రణకు చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి వైద్యారోగ్య శాఖ కమిషనర్ కర్ణన్ సమీక్ష జరిపారు. జిల్లాలో మలేరియా, డెంగ్యూ, విషజ్వరాల పరిస్థితి గురించి ఆరా తీశారు. గడిచిన మూడేళ్ళుగా జిల్లాలో ఎలాంటి మలేరియా కేసులు నమోదు కాలేదని, అయితే పట్టణ ప్రాంతాలలో ఒకింత వేగంగా విస్తరిస్తున్న డెంగ్యూ వ్యాధిని నియంత్రించేందుకు క్షేత్రస్థాయిలో విస్తృత చర్యలు చేపట్టాలని సూచించారు. వైద్యారోగ్య శాఖతో పాటు మున్సిపల్, పంచాయతీరాజ్ తదితర శాఖలు కూడా పరస్పర సమన్వయంతో పని చేస్తూ, సీజనల్ వ్యాధుల నివారణకు అంకితభావంతో కృషి చేయాలని అన్నారు. ముఖ్యంగా సీజనల్ వ్యాధులు సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరిస్తూ, అవగాహన కల్పించాలని సూచించారు. పారిశుధ్య కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహించాలని, ఎక్కడైనా నీరు నిల్వ ఉన్నట్లు గమనిస్తే ఆయిల్ బాల్స్ వేయాలని, గంబూషియా చేప పిల్లలను వదలాలని, పిచికారీ మందు వేయించాలని, దోమలు వ్యాప్తి చెందకుండా ఫాగింగ్ చేయాలని అన్నారు. ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో సీజనల్ వ్యాధుల నివారణకు సంబంధించిన మందులు అందుబాటులో ఉంచాలని, వ్యాధుల పరిస్థితిపై రోజువారీగా నివేదికలు సమర్పించాలని ఆదేశించారు. డెంగ్యూ కేసు నమోదైన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించి తక్షణమే నివారణ చర్యలు చేపట్టాలని, పరిస్థితిని ఉన్నతాధికారులకు తెలియజేయాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించాలని, అన్ని ఇండ్లు, సంస్థలలో చేపట్టి, నిలువ నీటినంతటిని బయట పారబోసి దోమలు వ్యాప్తి చెందకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతి నివాస ప్రాంతాన్ని ఏ.ఎన్.ఎంలు, ఆశ వర్కర్లు సందర్శించాలని, ఇంటి లోపల, పరిసరాలలో నిలువ నీరు, చెత్త చెదారం లేకుండా చూసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని పాఠశాలలు, వసతి గృహాలు, అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలన్నారు. మున్సిపాలిటీలలో వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు సమన్వయంతో పనిచేస్తూ సీజనల్ వ్యాధులను నివారించేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి అంగన్వాడీ కేంద్రంలో జింక్ మాత్రలు, ఓ.ఆర్.ఎస్. అందుబాటులో ఉంచాలని అన్నారు. డెంగ్యూ తదితర సీజనల్ వ్యాధులకు సంబంధించిన వివరాలను ప్రైవేట్ ఆసుపత్రులు సైతం అందించేలా చూడాలన్నారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా సంబంధిత శాఖల అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. పంచాయతీరాజ్, మున్సిపల్, మహిళా శిశు సంక్షేమం తదితర శాఖలు వైద్యారోగ్య శాఖతో సమన్వయము ఏర్పర్చుకుని, డెంగ్యూ, విషజ్వరాలు వంటివి ప్రబలకుండా ప్రణాళికాబద్ధంగా పని చేయాలని అన్నారు. వ్యాధులు ప్రబలకముందే ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటే, చాలా వరకు సీజనల్ వ్యాధులను నిరోధించవచ్చని సూచించారు. పట్టణ ప్రాంతాలలో మున్సిపల్ అధికారులు, గ్రామాలలో ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు వైద్యారోగ్య శాఖ అధికారులతో కలిసి సమర్ధవంతంగా పని చేయాలని అన్నారు. సమీక్షా సమావేశంలో రాష్ట్ర వైద్యారోగ్య శాఖ అదనపు సంచాలకులు అమర్ సింగ్, అదనపు కలెక్టర్ అంకిత్, నగరపాలక సంస్థ కమిషనర్ మకరంద్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి తుకారాం రాథోడ్, డీఆర్డీఓ సాయాగౌడ్, డీపీఓ తరుణ్ కుమార్ చక్రవర్తి, మున్సిపల్ కమిషనర్లు, వైద్యాధికారులు పాల్గొన్నారు.

# సినిమా తీరు

# అమెజాన్ కోసం రానా షో

ప్రముఖ నటుడు రానా దగ్గుబాటి తెలుగులో సినిమా చేసి చాలా కాలం అయింది. 2022 లో పవన్ కళ్యాణ్ తో చేసిన 'భీమ్లా నాయక్' తరువాత వచ్చిన 'విరాట పర్వం' విడుదలైన తరువాత, రానా తెలుగు సినిమా చెయ్యలేదు. సుమారు రెండు సంవత్సరాలకి పైగా అయింది, రానా తెలుగు సినిమా వొప్పుకొని. అయితే ఇప్పుడు రానా దగ్గుబాటి తమిళ సినిమా చేస్తున్నారు. రజినీకాంత్ కథానాయకుడిగా నటిస్తున్న 'వెట్టియాన్' లో రానా విలన్ గా నటిస్తున్నాడు. దీనికి 'జై భీం' ఫేమ్ టిజె జ్ఞానవేల్ దర్శకుడు. ఈ సినిమా చిత్రీకరణ ఇంకా కొంచెం మిగిలి వుంది అని తెలిసింది. ఇదిలా ఉండగా రానా దగ్గుబాటి ఈమధ్య చాలా చిన్న సినిమాలని ప్రోత్సహిస్తున్నాడు. ఇంతకు ముందు 'పరేషాన్' అనే సినిమాని ప్రోత్సహించినట్టుగానే ఇప్పుడు '35' అనే సినిమాకి రానా ముందుండి నడిపిస్తున్నాడు. అలాగే మలయాళం సూపర్ స్టార్ దుల్కర్ సల్మాన్ తో ఒక సినిమా నిర్మిస్తున్నాడు రానా. ఈ సంవత్సరం ఈ సినిమా చిత్రీకరణ మొదలవుతుందని తెలుస్తోంది. ఇవి కాకుండా రానా దగ్గుబాటి అమెజాన్ ప్రైమ్ వీడియో కోసం ఒక షో చేస్తున్నట్టుగా తెలిసింది. ఈ షో కి 'ది రానా కనెక్షన్' అని పిలుస్తున్నారు. ఇందులో రానా దగ్గుబాటి దక్షిణాదికి చెందిన అగ్ర నటులను ఒక దగ్గరకి చేర్చి వారితో సంభాషించనున్నట్టుగా తెలుస్తోంది. అయితే ఇంతకు ముందు నటులతో చాలా షో లు వచ్చినా, రానా ఇది తన మార్కు వుండేటట్టుగా ఒక అద్భుతమైన కాన్సెప్ట్ తో వెళుతున్నట్టుగా తెలిసింది. ఈ షో కోసమని రామానాయుడు స్టూడియో లో ఒక సెట్ కూడా తయారవు తోంది అని వినికిడి. అలాగే కొన్ని తెలుగు సినిమాలు కూడా ఈ సంవత్సరం ప్రకటించే



అవకాశం ఉందని తెలుస్తోంది. ఇవన్నీ కాకుండా 'రానా నాయుడు' వెబ్ సిరీస్ రెండో సీజన్ చిత్రీకరణ జరుగుతోంది. ఇందులో తన చిన్నాన్న వెంకటేష్ తో నటిస్తున్న సంగతి తెలిసిందే. మొదటి సీజన్ అద్భుతమైన విజయం సాధించింది.

# భారతీయుడు-2 రన్‌టైమ్ 3.04 గంటలు

ప్రముఖ నటుడు కమల్ హాసన్ హీరోగా శంకర్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'భారతీయుడు 2'సినిమా 'భారతీయుడు'కు సీక్వెల్‌గా వస్తోంది. తాజాగా ఈ యాక్షన్ థ్రిల్లర్ సెన్సార్ పూర్తి చేసుకుంది. కొన్ని సూచనలు ఇస్తూ సెన్సార్ బోర్డు దీనికి యూ/ఏ సర్టిఫికెట్ ఇచ్చింది. 'భారతీయుడు 2' రన్‌టైమ్ ఏకంగా 3.04గంటలుఉంది. కొన్ని సన్నివేశాల్లో ఉపయోగించిన పదాలను మ్యూట్ చేయాలని సెన్సార్ బోర్డ్ చిత్రబృందాన్ని సూచించింది. ఇంత నిడివి ఉన్న చిత్రాలు ప్రేక్షకులను ఆకట్టుకోవాలంటే అందుకు తగిన కథ, కథనాలు ఉండాలి.అయితేశంకర్ ఈ విషయంలో పూర్తి విశ్వాసంతో ఉన్నారు. దీని గురించి ఆయన మాట్లాడుతూ అన్ని సన్నివేశాలు అద్భుతంగా వచ్చాయన్నారు. జులై 12న ఈ సినిమా విడుదల కానుంది.ఇటీవల వచ్చిన 'యానిమల్', 'సలార్', 'కల్కి 2898 ఏడీ' చిత్రాలు మూడు గంటలకు పైగా రన్‌టైమ్‌తో విడుదలయ్యాయి. ఇప్పుడు వీటి జాబితాలో కమల్ హాసన్ 'భారతీయుడు 2' చేరింది. ఆ సినిమాలన్నీ విజయం సాధించి కలెక్షన్ల వర్షం కురిపించాయి.




## అందానికే మరో అందం....






# అసలు కథంతా ముందున్నది




## కల్కి సీక్వెల్‌పై నాగ్ అశ్విన్ వ్యాఖ్య

ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కిన 'కల్కి 2898 ఏడీ' ప్రభంజనం సృష్టిస్తోంది. ఈ చిత్రానికి సీక్వెల్ ఉన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే నిర్మాత పలు సందర్భాల్లో దాని గురించి మాట్లాడారు. తాజాగా మొదటిసారి నాగ్ అశ్విన్ 'కల్కి' సీక్వెల్‌పై స్పందించారు. అసలు కథ మొదలయ్యేది పార్ట్2లోనే అంటూ ఆసక్తికర విషయాన్ని పంచుకున్నారు. సీక్వెల్‌కు సంబంధించి నెలరోజుల షూటింగ్ చేశాం. దానిలో 20శాతం బెస్ట్‌గా వచ్చింది. ఇంకా ముఖ్యమైన యాక్షన్ సన్నివేశాలు చిత్రీకరించాల్సి ఉంది. వాటిని కొత్తగా ప్రారంభించాలి. ఈ సీక్వెల్‌లో కమల్ హాసన్, ప్రభాస్ , అమితాబ్ మధ్య భారీ యాక్షన్ సన్నివేశాలుంటాయి. అశ్వత్థామ, కర్ణుడు, యాస్కిన్‌ల మధ్య శక్తిమంతమైన ధనుస్సు కీలకం కానుందని అన్నారు. యాస్కిన్ పాత్రకు సీక్వెల్‌లో నిడివి ఎక్కువ ఉంటుందని ఇటీవల కమల్ కూడా చెప్పారు. దీంతో 'కల్కి2'పై ఆసక్తి పెరిగింది. ఈ సినిమాకు వస్తోన్న ఆదరణపై నాగ్ అశ్విన్ సంతోషం వ్యక్తం చేశారు. 'ప్రేక్షకులు దీన్ని ఎంతగానో ఎంజాయ్ చేస్తున్నారు. ఎంతోమంది ఆడియన్స్ ఒకసారి కంటే ఎక్కువసార్లు దీన్ని వీక్షిస్తున్నారు. సినిమా విజయం సాధించిందని చెప్పడానికి అదే సంకేతం' అంటూ ప్రేక్షకులకు ధన్యవాదాలు చెప్పారు.జూన్ 27న ప్రేక్షకుల ముందుకు వచ్చిన 'కల్కి' కలెక్షన్లలో రికార్డులు సృష్టిస్తోంది. ఇప్పటి వరకు రూ.700కోట్లకు పైగా వసూళ్లు చేసినట్లు చిత్రబృందం తెలిపింది. త్వరలోనే ఈ సైన్స్ ఫిక్షన్ రూ. 1000 కోట్ల క్లబ్‌లో చేరడం ఖాయమని అభిమానులు అంటున్నారు. ఆడియన్స్‌ను కొత్త ప్రపంచంలోకి తీసుకెళ్లిన ఈ చిత్రంలో అగ్ర నటులు అమితాబ్ బచ్చన్.. అశ్వత్థామగా, కమల్ హాసన్.. సుప్రీం యాస్కిన్‌గా ఆకట్టుకున్నారు.

# నేడు జింబాబ్వేతో తొలి టి20 మ్యాచ్.. కుర్రాళ్లు రాణించేనా?




హరారే: జింబాబ్వేతో జరిగే ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్‌కు యువ ఆటగాళ్లతో కూడిన టీమిండియా సమరోత్సాహంతో సిద్ధమైంది. శనివారం ఇరు జట్ల మధ్య తొలి టి20 మ్యాచ్ జరుగనుంది. ఈ సిరీస్‌లో శుభ్‌మన్ గిల్ భారత జట్టుకు సారథ్యం వహిస్తున్నాడు. ప్రపంచకప్‌లో ఆడిన సీనియర్లకు, ఇతర క్రికెటర్లకు ఈ సిరీస్‌లో విశ్రాంతి కల్పించారు. గిల్ నేతృత్వంలో దాదాపు పూర్తిగా కొత్త జట్టే సిరీస్‌లో బరిలోకి దిగుతోంది.మరోవైపు జింబాబ్వే పూర్తి స్థాయి జట్టుతో సిరీస్‌కు సిద్ధమైంది. ఆతిథ్య జట్టుకు సీనియర్ ఆల్‌రౌండర్ సికందర్ రజా కెప్టెన్‌గా వ్యవహరిస్తున్నాడు. భారత్ పూర్తిగా యువ ఆటగాళ్లతో నిండివుంది. గిల్ తప్ప సీనియర్లు ఎవరూ జట్టులో లేరనే చెప్పాలి. ఇలాంటి స్థితిలో భారత్ ఎలా ఆడుతుందనే అందరిలోనూ ఆసక్తి రేకెత్తిస్తోంది. కెప్టెన్ గిల్‌పై జట్టు భారీ ఆశలు పెట్టుకుంది. ఇక ఐపిఎల్‌లో మెరుపులు మెరిపించిన ఆటగాళ్లకు సిరీస్‌లో చోటు కల్పించారు. గిల్‌తో పాటు అభిషేక్ శర్మ, రుతురాజ్ గైక్వాడ్, ధ్రువ్ జురెల్, జితేస్ శర్మ, రింకు సింగ్, సుందర్‌లు జట్టులో కీలక ఆటగాళ్లుగా ఉన్నారు.రుతురాజ్, అభిషేక్‌లు ఐపిఎల్‌లో విధ్వంసక బ్యాటింగ్‌తో అలరించిన విషయం తెలిసిందే. ఈసారి కూడా వీరిపై జట్టు భారీ ఆశలు పెట్టుకుంది. కెప్టెన్ గిల్‌తో కలిసి రుతురాజ్, అభిషేక్‌లలో ఎవరూ ఇన్నింగ్స్‌ను ప్రారంభిస్తారనేది ఇంకా స్పష్టత రాలేదు. సీనియర్లు లేకున్నా యువ క్రికెటర్లతో కూడిన భారత్‌ను తక్కువ అంచనా వేయలేం. ఐపిఎల్‌లో ఆడిన అనుభవం ఆటగాళ్లకు సానుకూలంగా మారనుంది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో భారత్ సమతూకంగా కనిపిస్తోంది. ప్రతిభావంతులైన బ్యాటర్లు, బౌలర్లు జట్టుకు అందుబాటులో ఉన్నారు. ఇక సిరీస్‌లో అందరి దృష్టి అభిషేక్ శర్మపై నిలువనుంది.అతను ఎలా ఆడతాడనేది ఆసక్తికరంగా మారింది.మరోవైపు యువ ఆటగాళ్లకు ఇది మంచి అవకాశంగా చెప్పొచ్చు. రానున్న రోజుల్లో టీమిండియాలో చోటు సంపాదించాలంటే అందివచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత వీరిపై నెలకొంది. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని సెలెక్టర్లు కొంతకాలంగా యువ ఆటగాళ్లకు వరుస అవకాశాలు కల్పిస్తున్న సంగతి తెలిసిందే. తాజాగా జింబాబ్వే సిరీస్‌లోనూ యువ ఆటగాళ్లకే ఛాన్స్ ఇచ్చారు. కుర్రాళ్లు కూడా ఈ ఛాన్స్‌ను తమకు అనుకూలంగా మార్చుకునేందుకు సిద్ధమయ్యారు. గిల్, అభిషేక్, పరాగ్, రింకు, జురేల్, అవేశ్ ఖాన్, ఖలీల్, సాయి సుదర్శన్, బిష్ణోయ్ తదితరులతో భారత్ చాలా బలంగా ఉంది.

తమ మార్క్ ఆటతో చెలరేగితే జింబాబ్వేను ఓడించడం పెద్ద కష్టమేమీ కాదు.ఇక ఆతిథ్య జింబాబ్వే జట్టును కూడా తక్కువ అంచనా వేయలేం. బ్యాటింగ్, బౌలింగ్‌లో ఆ జట్టు సమతూకంగా కనిపిస్తోంది. సికందర్ రజాపై జట్టు భారీ ఆశలు పెట్టుకుంది. కెప్టెన్‌గా, బ్యాటర్‌గా జట్టును ముందుండి నడిపించాల్సిన బాధ్యత అతనిపై నెలకొంది. జొనాథన్ క్యాంప్‌బెల్, ఇన్నొసెంట్ కైయా, బ్రియాన్ బెన్నెట్, క్లైవ్ మదాండె, లుక్ జొంగ్వె, మసకద్జా తదితరులతో జట్టు బలంగా కనిపిస్తోంది. ఇరు జట్లలోనూ ప్రతిభావంతులైన ఆటగాళ్లు ఉండడంతో సిరీస్ ఆసక్తికరంగా సాగడం ఖాయం.

జట్ల వివరాలు:భారత్: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రుతురాజ్ గైక్వాడ్, అభిషేక్ శర్మ, రియాన్ పరాగ్, ధ్రువ్ జురెల్, రింకు సింగ్, వాషింగ్టన్ సుందర్, అవేశ్ ఖాన్, ముకేశ్ కుమార్, ఖలీల్ అహ్మద్, రవి బిష్ణోయ్, సాయి సుదర్శన్, జితేష్ శర్మ, తుషార్ దేశ్‌పాండే, హర్షిత్ రాణా.జింబాబ్వే: బ్రియాన్ బెన్నెట్, మరుమాని, సికందర్ రజా (కెప్టెన్), జొనాథన్ క్యాంప్‌బెల్, క్లైవ్ మదాండె, ఇన్నొసెంట్ కైయా, వెస్లీ మధేవర్, లుక్ జొంగ్వే, వెల్లింగ్టన్ మసకద్జా, మజరబ్బాని, రిచ్ నగర్వా, టెండయ్, చతరా, బ్రాండన్ మవుతా, డియాన్ మేయర్స్, ఫరాజ్అక్రమ్, అంతుమ్ నఖ్వి.

# కాలిన గాయాలకు తక్షణ ఉపశమనం కలిగించే కలబంద, పెరుగు, తేనె..



సంవత్సరంలో వచ్చే అతి పెద్ద పండుగ దీపావళి. దేశం మొత్తం చాలా ఉత్సాహంగా, ఆనందోత్సవాలతో 5 రోజు పాటు జరుపుకునే ఈ పండుగ నాడు టపాకాయలను కాల్చడం సంప్రదాయం. దీపావళి రోజున పిల్లలు మరియు పెద్దలు అందరూ క్రాకర్స్ కాల్చడం పరిపాటి. అయితే ఈ ఆనంద సమయంలో సరైన జాగ్రత్తలు తీసుకోకపోవడం వల్ల గాయాలు అయ్యే ప్రమాదం ఉంది. టపాకాయలను కాల్చనడం వల్ల ఏర్పడే చిన్న చిన్న కాలిన గాయాలకు వెంటనే చికిత్స చేస్తే కాలిన గాయాలు వెంటనే మానిపోతాయి. మంట నుండి విముక్తి కలిగిస్తాయి.మీ కాలిన గాయాలకు ఉపశమనం కలిగించడానికి కొన్ని ఆయుర్వేద చిట్కాలున్నాయి. క్రాకర్స్ కాల్చడం వల్ల కాలిన గాయాలు చిన్నవైతే వాటిని ఈ సింపుల్ చిట్కాలతో నయం చేసుకోవచ్చు. ఇవి చాలా ప్రభావంతంగా మరియు సున్నితంగా నయం చేస్తాయి. కాలడం వల్ల చర్మంపై ఏర్పడ్డ బొబ్బలు, చర్మంలో మంట, అసౌకర్యాన్ని వెంటనే తగ్గిస్తాయి. ఆ సింపుల్ చిట్కాలు ఏంటో మీరే చూడండి. అలోవెర జెల్ అలోవెర జెల్ :అలోవెర జెల్ చాలా ప్రభావవంతమైన హోం రెమెడీ. ఇది చర్మంలో మంటను వెంటనే తగ్గిస్తుంది. దీని ఉండే చల్లబరిచే గుణాలు కాలిన గాయం వల్ల ఏర్పడే చర్మంలో చీకాకును, కాలిన గాయాలను తగ్గిస్తుంది. అందుకోసం అందులో కొద్దిగా చన్నీటిని పోయాలి. తర్వాత అలోవెర ఆకు తీసుకుని ఫ్రిడ్జ్ లో ఉంచాలి. 5 నిముషాల తర్వాత జెల్ తీసుకుని కాలిన గాయం మీద 10-15నిముషాల పాటు అప్లై చేయాలి.చర్మంపై కాలిన గాయం మంట నుండి వెంటనే ఉపశమనం కలిగిస్తుంది.తేనె: తేనె:మరో ప్రభావంతమైన హోం రెమెడీ తేనె. ఇది చాలా సులభంగా అందరి వంటింట్లో ఉండేది. కాలిన వెంటనే ఆ ప్రదేశంలో చల్లటి నీటితో తేనె కలిపి కాలిన గాయాలపై అప్లై చేయాలి. పెరుగు:: పెరుగును ప్రభావంతమైన ప్రదేశంలో అప్లై చేయడం వల్ల వెంటనే ఉపశమనం కలిగిస్తుంది. కాలిన గాయాల వల్ల ఏర్పడ్డ మచ్చలు, గాయాలను పెరుగు



ప్రభావవంతంగా తొలగిస్తుంది. అవసరం అనుకుంటే రోజుకు ఎక్కువ సార్లు అప్లై చేస్తుండండి.

కీరదోసకాయను తీసుకుని మెత్తగా పేస్ట్ చేసి, అవసరం అయితే దీన్ని ఫ్రిడ్జ్ లో కొద్ది సేపు ఉంచాలి. ఇలా చల్లగా ఉన్నది కాలిన గాయాలపై లేపనంగా రాయడం వల్ల తక్షణ ఉపశమనం కలిగిస్తుంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY BYAGAL SRINIVAS, PRINTED AT S.S. PRINTERS & FILE MAKERS, PUS ALAGALLY, JAWAHAR ROAD, Town & Dist.NIZAMABAD- 503001, TELANGANA STATE, PUBLISHED AT H.NO: 6-11-174/1, NAMDEVWADA, Town & Dist. NIZAMABAD, TELANGANA STATE - 503001.EDITOR: BYAGAL SRINIVAS.